విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 23 జూన్ 2024 8పేజీలు

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: ఈనెల 25,26వ తేదీలలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటన ను విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్‌లోని సమావేశపు మందిరంలో ఈనెల 25, 26వ తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటన నేపథ్యం లో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలుతో కలిసి సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివా సులు,డి ఆర్ ఓ బి.పుల్లయ్య,డ్వామా పీడీ ఎన్. రాజశేఖర్ సంబంధింత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 25, 26 తేదీలలో రెండు రోజులు కుప్పంలో పర్యటించనున్నారని,ఈ రెండు రోజుల పర్యటన విజయ వంతంగా నిర్వహించేందుకు శాఖలవారీగా

2

శిధిలావస్థలో...

జాతి సంపద

- ఆదరణ కరువై దీనావస్థలో వారసత్వ కళాఖండాలు

శత్రుదేశాల రాజులు మన దేశం పై దండెత్తి గుళ్ళు గోపురాలు కట్టడాలను ధ్వంసం చేసి అపారమైన సంపదను దోచుకోగా మిగిలిన శిధిలావస్థలో వున్న దేశ సంస్కృతి ని చాటే వారసత్వ సంపద అయిన కళాఖండాలు ను కాపాడటంలో చంద్రగిరి పురావస్తు శాఖ నిర్లక్ష్యం కారణంగా శిధిలావస్థకు చేరుకొంది. ఆదరణ కరువవ్వటంతో అవి దీనావస్థలో పడ్డాయి.



2

శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనం, లడ్డూ ...

ధరల్లో ఎటువంటి మార్పు లేదు

- టీటీడీ ధరలను సవరించిందని పలు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలు అవాస్తవం - టీటీడీ

విశాలాంధ్ర - తిరుమల :

తిరుమల శ్రీవారి రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం మరియు రూ. 50 లడ్డూ ప్రసాదం ధరల్లో ఎటువంటి మార్పు లేదని టీటీడీ స్పష్టం చేసింది.పలు సామాజిక మాధ్యమాలలో శ్రీవారి లడ్డు ధరలు, ప్రత్యేక ప్రవేశ దర్శనం ధరలును టీటీడీ సవరించినట్లు వస్తూన్న వార్తలు అవాస్తవమని భక్తులకు తెలియజేయడమైనది.ప్రత్యేక ప్రవేశ దర్శనం కొరకు దళారులను సంప్రదించొద్దు - భక్తులకు టీటీడీ విజ్ఞప్తి కొన్ని వాట్సఅప్ గ్రూపులలో తిరుమల దర్శనానికి సంబంధించి అధిక ధరలకు ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు పొంద వచ్చునని కొంతమంది వారి ఫోన్ నంబర్లతో కూడిన సమాచారం సర్కులేట్ అవుతున్నది. వాస్తవానికి శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనానికి సంబంధించి టీటీడీ వెబ్సైట్ ద్వారానే కాకుండా వివిధ రాష్ట్రాలకు సంబంధించిన టూరిజం విభాగాలకు కొంత టికెట్ల కేటాయింపు జరిగింది. భక్తులు ఎవరైనా సంబంధిత టూరిజం ద్వారా ఈ టిక్కెట్లను పొందే సౌకర్యం ఉన్నది. టూరిజం ద్వారా రావాలి అనుకొనే భక్తులు, దళారీ ల ద్వారా కాకుండా, నేరు గా, రాష్ట్ర టూరిజం వెబ్సైట్ ద్వారా కూడా దర్శనం ప్యాకేజీ టికెట్స్ పొందే అవకాశం ఉంది. భక్తులు గమనించగలరు.అయితే కొందరు దళారులు అమాయకులను తాము సదరు టూరిజం వెబ్సైట్ ద్వారా మీకు టిక్కెట్లు బుక్ చేసి ఇస్తామని ఇందుకుగాను ధర ఎక్కువ అవుతుందని పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్టు మా దృష్టికి వచ్చింది.

2

డయేరియా నియంత్రణకు

కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళిక అమలు చేయండి

- ఇంఛార్జి జిల్లా కలెక్టర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర - తిరుపతి: డయేరియా నియంత్రణ, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు జూలై 1వ తేదీ నుండి ఆగస్టు 31 వరకు రెండు మాసాల పాటు జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాన్ని స్టాప్ డయేరియా షెడ్యూల్ మేరకు ప్రణాళికా బద్ధంగా పంచాయితీ రాజ్,ఆర్ డబ్ల్యూఎస్, మునిసిపల్ శాఖ లు, ఆరోగ్య శాఖ తదితర సంబం ధిత శాఖల

2

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి) కేటాయించిన విధులను అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు..రాష్ట్ర ముఖ్య మంత్రి రెండు రోజుల పర్యటనలో భాగంగా 25 వ తేదీన పి ఈ ఎస్ మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ ద్వారా కుప్పానికి చేరుకోవడం, హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ పరిశీలన ,బహిరంగ సభ లో పాల్గొనడం,అధికారులతో సమీక్ష, రాత్రికి కుప్పంలో బస.రెండవ రోజు ప్రజల నుండి వినతుల స్వీకరణ,ఇతరత్రా కార్యక్రమాలు అనంతరం పిఈఎస్ మెడికల్ కళాశాల నుండి హెలిపాడ్ ద్వారా .రాష్ట్ర ముఖ్య మంత్రి బయలుదేరి వెళ్లడం జరుగుతుందని తెలిపారు..రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టడం జరుగుతున్నదని, ఎలాంటి లోటుపాట్లు కు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. సీఎం పర్యటన కోసం పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. హెలిపాడ్ వద్ద ఆర్ అండ్ బి అధికారులు బ్యారికేడ్ లు ఏర్పాటు చేయాలన్నారు.హెలిప్యాడ్ నుంచి వెళ్లే రూట్ మ్యాప్ లను పక్కా గా సిద్ధం చేయాలన్నారు... శానిటేషన్ ను నిర్వహణ పై మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు స్నాక్స్, వాటర్ ప్యాకెట్స్, బటర్ మిల్క్ సిద్ధంగా ఉంచి వారికి పంపిణీచేయాలన్నారు.మెడికల్ క్యాంపు ఏర్పాటు,గ్రీవెన్స్ డెస్క్ ఏర్పాటు చేయాలనీ, నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు వారి వారి శాఖల ప్రగతి కి సంబంధించిన నివేదికలను సిద్ధం చేసుకోవాలన్నారు. దీనితో పాటు జిల్లా కు సంబంధించిన సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని సి పి ఓ ను కలెక్టర్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనకు సంబంధించి పటిష్టమైన బందోబస్తు ప్రణాళికను సిద్ధం చేయడం జరిగిందని భద్రతాపరంగా అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేస్తున్నామన్నారు.ఈ సమావేశంలో పి ఆర్, ఆర్ డబ్ల్యు ఎస్,ఆర్ బి ఎస్ సి,ఇరిగేషన్ లు చంద్రశేఖర్ రెడ్డి, విజయ్ కుమార్,ఉమా మహేశ్వర్ రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి, హౌసింగ్,డి ఆర్ డి ఎ మెప్మా పీడీలు పద్మనాభం, తులసి, రాధమ్మ,డి సి హెచ్ ఎస్ డా.రాజశేఖర్ రెడ్డి,డి పి ఓ లక్ష్మి,హార్టికల్చర్, పశు సంవర్ధక,సిరికల్చర్ శాఖల అధికారులు మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్,శోభారాణి, సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు కుప్పం,పలమనేరు, నగరి చిత్తూరు,ఆర్డీఓలు శ్రీనివాసులు,మనోజ్ రెడ్డి, వెంకట్ రెడ్డి,చిన్నయ్య, కుప్పం మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర రావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ధరల్లో ఎటువంటి మార్పు లేదు

(మొదటి పేజీ తరువాయి) ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల బుకింగ్ లో అమాయకులైన భక్తులను మోసగిస్తున్న దళారులపై టీటీడి విజిలెన్స్ విభాగము కఠిన చర్యలు తీసుకుంటుందని తెలియజేయడమైనది అంతేకాకుండా ఇటువంటి దళారుల మాటి నమ్మి మోసపోవద్దని భక్తులకు విజ్ఞప్తి చేయడమైనది.

కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళిక అమలు చేయండి

(మొదటి పేజీ తరువాయి) అధికారులు సమన్వయంతో ప్రజల్లో అవగాహన కల్పించాలని, సున్నా నుండి 5 సం. ల లోపు పిల్లలు మరణాలను నియంత్రించాలని, వివిధ శాఖల అధికారులతో వారి శాఖలపై సమీక్ష నిర్వహించి ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా ప్రతి అధికారి పని చేయాలనీ ఇంఛార్జి కలెక్టర్ ధ్యాన చంద్ర పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వర్చువల్ విధానంలో అన్ని మండలాల తాసిల్దార్లు, ఎంపిడిఓ లు, ఆర్ డబ్ల్యూఎస్, మునిసిపల్, డివిజన్ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, జిల్లా అధికారులతో ప్రత్యక్ష సమన్వయ సమావేశం కలెక్టర్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డయేరియా నియంత్రణ, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు జూలై 1వ తేదీ నుండి ఆగస్టు 31 వరకు రెండు మాసాల పాటు జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాన్ని స్టాప్ డయేరియా షెడ్యూల్ మేరకు ప్రణాళికా బద్ధంగా పంచాయితీ రాజ్,ఆర్ డబ్ల్యూఎస్, మునిసిపల్ శాఖలు, ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ తదితర సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రజల్లో అవగాహన కల్పించాలని, సున్నా నుండి 5 సం. ల లోపు పిల్లలు మరణాలను నియంత్రించాలని, వివిధ శాఖల అధికారులతో వారి శాఖలపై సమీక్ష నిర్వహించి ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా ప్రతి అధికారి పని చేయాలనీ అన్నారు. స్టాప్ డయేరియా జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసి సోమవారం సంబంధిత శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించి ప్రణాళికా బద్ధంగా టైం లైన్ మేరకు డయేరియా ప్రబలకుండా నియంత్రణపై ప్రజల్లో అవగాహన కల్పించాలని,తగినంత ఓఆర్ఎస్ మరియు జింక్, ఫ్లూయిడ్స్, గ్రామీణ ఆరోగ్య కేంద్ర స్థాయి వరకు స్టాక్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిలోని అందరూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వాటర్ సోర్సుల్లో వెంటనే నీటి కాలుష్య పరీక్షలు నిర్వహించి, నిర్ధారణ అయినచో నియంత్రణ చర్యలు చేపట్టాలని, పంచాయితీరాజ్, ఆర్ డబ్ల్యుఎస్,మున్సిపల్ శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే వివిధ డ్రైన్ల గుండా వెళ్ళే తాగునీటి పైపులైన్ల లీకేజీలను అరికట్టాలని, ఓహెచ్ఎస్ఆర్ లను, వాటర్ ట్యాంకులను కూడా పూర్తిగా తనిఖీ చేసి శుభ్రం చేయడం, క్లోరినేషన్ చేయడం, లీకేజీలను నియంత్రించాలని అన్నారు. గ్రామ వార్డు సచివాలయాల సిబ్బందిని, ఎఎన్ఎం అంగన్వాడీ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పూర్తి భాగస్వామ్యంతో వ్యక్తిగత పరిశుభ్రతపై ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, చేతులను శుభ్రంగా ఉంచుకోవడం, వ్యర్థాల సక్రమ నిర్వహణ, సురక్షిత తాగునీరు,ఫంక్షనల్ టాయిలెట్లుపై ఇంటింటా ప్రచార కార్యక్రమం చేపట్టి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ ట్యాబ్లెట్లు పంపిణీకి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా రోటావైరస్, మీజిల్స్ ఇంజక్షన్లు వేయడం వంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. హైరిస్క్ ఏరియాల్లో ర్యాపిడ్ యాక్షన్ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సంబంధిత శాఖల భాగస్వామ్యంతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థలను కూడా ఈ ప్రచార కార్యక్రమంలో భాగస్వాములను చేయాల్సి ఉంటుందని తెలిపారు.ఈనెల 24లోపు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ హెల్త్ అండ్ వెల్నెస్ ఐదేళ్ళ లోపు చిన్నారులను గుర్తించడం చేయాలని ఈనెల 24 నుండి 30 వ తేదీ లోపు విలేజ్,వార్డు సచివాలయాలు,విలేజ్ హెల్త్ క్లినిక్, పిహెచ్సి, యుహెచ్సి మరియు జిల్లా స్థాయి మైక్రో ప్లాన్ రూపొందించుకున్న మేరకు ఓఆర్ఎస్, జింక్ స్టాక్ ఏర్పాటు, కమ్యూనికేషన్ స్ట్రాటజీ మానిటరింగ్ మెకానిజాన్ని ఏర్పాటు చేసుకుని పర్యవేక్షించా లని, అలాగే డయేరియా నియంత్రణపై ఈనెల 24 నుండి 30 వరకు గ్రామ,వార్డు సచివాలయాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ లు, పిహెచ్సి, జిల్లా స్థాయిలో అందరు స్టేక్ హోల్డర్లకు కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ, ఐఈసి మెటీరియల్ పై ఎస్ఓపీ మేరకు చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ కు సూచించారు. అలాగే జిల్లా అధికారులతో వారి శాఖలకు సంబంధించి మండల, డివిజన్, మున్సిపల్ స్థాయిలో ఏమైనా పెండింగ్ అంశాలు ఉంటే వాటిపై సమీక్షించి పలు సూచనలు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీలపై శ్రద్ధ పెట్టి నాణ్యతగా సకాలంలో పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా ఇసుక అక్రమ రవాణా జరగకుండా రెవెన్యూ, పోలీస్ అధికారులు, సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షణ ఉండాలని సూచించారు. అలాగే ఎన్నికల ప్రక్రియ పూర్తి అయిన నేపథ్యంలో అధికారులు పూర్తి స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు ద్వారా పేద ప్రజలకు సేవలు అందించే కార్యక్రమాలపై శ్రద్ధ పెట్టాలని అన్నారు. డెంగ్యూ కేసులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, సివిల్ సప్లైస్ గోడౌన్, ఎంఎల్ఎస్ పాయింట్ల పనితీరు సక్రమంగా ఉండాలని సూచించారు. నేను బడికి పోతా అనే విద్యా శాఖ కార్యక్రమం షెడ్యూల్ మేరకు నిర్వహణ ఉండాలని, స్కూల్ కిట్స్ విద్యార్థులకు పంపిణీ స్థానిక ఎమ్మెల్యే లతో సమన్వయం చేసుకుని ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలనీ సూచించారు. వివిధ శాఖలపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యక్షంగా పాల్గొనగా డివిజన్, మండల స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

జాతి సంపద

విశాలాంధ్ర - చంద్రగిరి: దేశ సంస్కృతికి నిదర్శనంగా నిలిచే పురాతన వారసత్వ కట్టడాలు, మండపాలు, గుళ్ళు ను కాపాడాల్సిన సంబందిత పురావస్తు శాఖ నిర్లక్ష్యం, ప్రభత్వాల వైఫల్యాలపై చరిత్రకారులు ధ్వజమెత్తుతున్నారు. భావితరాలకు దేశ సంస్కృతిని స్మరించుకొనే అవకశమే లేకుండా చేస్తున్నారు. దేశం ఎంతగా నవీన నాగరికతను సంతదరించుకుంటున్నా మన పురాతన సంస్కృతి నుంచే ఇవి పుట్టుకొచ్చినట్లు చారిత్రాత్మక కట్టడాలే నిదర్శనం. ప్రాచీన నాగరికత ఆధారంగానే జాతికి ఎన్నో ఉపయోగపడే ప్రయోగాలు, సంస్కరణలు నవీనయుగంలో జరిగినట్లు ఆధారాలున్నాయి. ఉదాహరణకు 1400 సంవత్సరాల క్రితం పల్లవరాజు రెండవ నరసింహ వర్మ కర్ణాటకలోని తలగిరి లో శివాలయం నిర్మించారు. ఈ ఆలయ శిల్పాలలో కంప్యూటర్ కీ- బోర్డు తో సహా ఉన్న శిల్పం ఎంతో ఆకర్షణీయంగా ఉంది. మన పూర్వీకులు భవిష్యత్ ప్రపంచ అభివృద్ధిని ముందే ఊహించి మహాగ్రంథాలు, ఇటువంటి శిల్పాలు ద్వారా తెలియజేశారు. అది మన దేశ గొప్పతనం. లి రతనాలను రాశులుగా పోసి వీదుల్లో విక్రయించిన శ్రీకృష్ణదేవరాయల కాలంలో నిర్మించిన చంద్రగిరి కోట, పురావస్తు శాఖ నిర్లక్ష్యంతో శిథిలావస్థకు చేరుకుంటున్నది. శ్రీ కృష్ణ దేవరాయలు రాయలకోటను రాజధానిగా చేసుకుని పరిపాలించిన కాలంలో రాజప్రసాదాల చుట్టూ నిర్మించిన శత్రుదుర్భేద్యమైన కోట గోడ ఉంది. ఈ కోట సుమారు ఐదు కిలోమీటర్ల మేర పొడవైనదిగా ఉంటుంది. నాయుడుపేట జాతీయ రహదారి పక్కనే ఉంటూ తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే కర్ణాటక తమిళనాడు,మహారాష్ట్ర ఇతర రాష్ట్రాల నుండి వాహనాల ద్వారా ప్రయాణించే యాత్రికులకు ఈ కోట గోడను చూడగానే కృష్ణదేవరాయల రాజ్యం గుర్తొస్తుంది. అలాంటి శత్రుదుర్భేద్యమైన కోట గోడ పై చెట్లు మొక్కల తో నిండి కనిపించక పోవటంతో యాత్రికులు నిరాశ చెందుతున్నారు. కొద్దిరోజుల తర్వాత మొక్కల వేర్లు పెద్దవై కోటగోడను పెకలించి శిధిలావస్థకు చేరుకునే ప్రమాదముంది. ఈ తరహా మొక్కలు, చెట్లను ప్రతియేటా జంగిల్ క్లియరెన్స్ ద్వారా తొలగించి కోటగోడ శుభ్రంగా కనిపించే విధంగా గతంలో ఉంచేవారు. ప్రస్తుతం నిధుల లేమి సిబ్బంది కొరత సాకు చూపుతూ వాటిని నిర్లక్ష్యం చేస్తున్నారు. కోటగోడ చుట్టూ శత్రుదేశాల సైనికులు దండెత్తడానికి వచ్చే సమయంలో అగర్తగా పిలవబడే స్థలంలో వర్షాకాలంలో నీరు చేరి అలాగే నీరు నిల్వ ఉండటంతో కోటగోడలు కూలిపోయే ప్రమాదం ఉంది. స్థానిక పురావస్తు శాఖ అధికారులు దీనిపై ఎలాంటి శ్రద్ధ చూపక పోవడం దురదృష్టకరం. పురావస్తు శాఖ చంద్రగిరి రీజియన్ కింద మండలంలో గుర్తింపు పొందిన మండపాలు, శిధిలమై ఉన్న దేవాల యాలు, జాబితా వీరి వద్ద లేకపోవడం విచారకరం. రాయల వారి కోట అనగానే పురావస్తుశాఖ దృష్టిలో రాజామహల్, రాణీమహల్ ప్రాకారాలే. ఈ ప్రాంతాలకు సమీపంలో ఉంటున్న శిథిలమై ఉన్న చారిత్రాత్మకమైన సంస్కృతికి నిలయమైన గోపురాలు ఆలయాలును పురావస్తు శాఖ పూర్తిగా విస్మరించింది. ప్రస్తుతం పర్యాటకులకు ఈ రెండు ప్రాకారాలే సందర్శించడానికి వీలుగా ఉన్నప్పటికీ రాణీమహల్ గా పిలవబడే గుర్రపుశాల మూసివేసి సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఆ ప్రాకారం మరమ్మతులకు నోచుకోక (రాణిమహల్) సందర్శకులను అనుమతించకపోవడంతో పర్యాట కులు ఉసూరుమంటూ వెళు తుండటం విచారకరం. కృష్ణదేవరాయల కాలంలో ఆస్థాన కవిగా పేరు పొందిన తెనాలి రామకృష్ణుడు కి చెందిన గృహం గా పిలవబడే రాజా మహల్ కు అతిసమీపంలో ఉంటున్న శిథిలమైన మట్టి గోడలను పరిరక్షించ లేకపోవటం దురదృష్టకరం. రాయల కోట ప్రాంగణంలో ఉండే ప్రసిద్ధి చెందిన కోనేరు పాచి పట్టి ఉన్నప్పటికీ కోనేరును శుభ్రపరచక పచ్చగా దుర్వాసనతో పర్యాటకులు ముక్కు మూసుకుని వెళ్లే పరిస్థితి. రాయల కోట చుట్టూ ప్రకారం గా ఉండే ఈ గోడలు పై అప్పట్లో శత్రువులు దండెత్తి వస్తున్న సమయంలో బురుజులు పై నుండి మన సైనికులు నిలబడి వారిని తరిమి తిప్పి కొట్టే వారు అన్నట్లు సమాచారం. ప్రస్తుతం బురుజుల జాడే కానరావటం లేదు. గతంలో శిథిలమైన కోట గోడ, గోపురాలు పాడుబడిన ఆలయాలను మరమ్మతుల కోసం పురావస్తుశాఖ నిధులు మంజూరు చేస్తూ ఉండేది. ఈ నిధులతో ఆ శాఖ అధికారుల ద్వారానే మరమ్మతులు చేస్తూ ఉండేవారు. ఈ మరమ్మతుల కోసం టెండరింగ్లపై స్థానికులకు ఎలాంటి సమాచారం ఇచ్చేవారు కాదు. మరమ్మత్తులు, పునర్ నిర్మాణాల కోసం అంచనాను అధికారులే వేసేవారు. పనులను అధికారులే చేపట్టడం వలన భారీ ఎత్తున లబ్ధి పొందే వారిని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రాయల కోటకు ఉత్తరాన దుర్గం ఉన్నది, దుర్గం కొండ పై అపారమైన కళా ఖండాలు, మండపాలు ఉన్నాయి. కొండపై ఉన్న మండపాలు నిఘాలేకపోవటంతో గుప్తనిధుల కోసం కొందరు తవ్వకాలు జరిపి అవి శిథిలావస్థలో పడి ఉన్నాయి. దుర్గం కొండ పై కి వెళ్ళడానికి మెట్లను మరమ్మతులు చేయకపోవడం ఒక కారణమైతే రహదారిని తీర్చిదిద్దితే గుప్త నిధుల కోసం వెళ్లే వారికి సౌకర్యంగా ఉంటుందని ఆ రహదారి మరమ్మతులకు నోచుకోక పర్యాట కులు వెళ్ళలేని పరిస్థితి. కోట నిర్మాణ దశలో నిర్మాణానికి అవసరమైన నీటి సదుపాయం కోసం కోట చుట్టూ బావులను నిర్మించారు. పురావస్తు శాఖ పర్యవేక్షణ లేక ప్రస్తుతం ఆ బావుల్లో కొన్ని ఆక్రమణలకు గురి కాగా మరికొన్ని బావువులు జాడే లేకుండా పోయాయి. శ్రీకృష్ణదేవరాయల కాలంలో స్వామివారికి నైవేద్యము ఇవ్వటానికి ముందుగా కోట వద్ద గల గంటా స్థంబంగా పిలవబడే ప్రదేశంలో ఓ గంట వాయించేవారు, ఆ గంట కొడితే రెడ్డివారి పల్లి వద్ద గల ఆలయం వరకు వినిపించగా అక్కడ మరో గంట మోగించేవారు, ఆ గంట తిరుమలకు వినబడితే అక్కడ స్వామివారికి నైవేద్యం సమర్పించే వారు అన్నట్లు సమాచారం. ప్రస్తుతం రెడ్డివారి పల్లి లో ఉన్న ఆ ఆలయం శిధిలావస్థకు చేరుకుంది.పిఎన్ రహదారి పక్కనే తొండవాడ పంచాయతీ పరిధిలో మరో ప్రసిద్ధిగాంచిన తిమ్మాపురం ఆలయం కలదు. ఆలయం చుట్టూ శిల్పులు తమ నైపుణ్యాన్ని ఉపయోగించి అతి సుందరంగా తీర్చిదిద్దబడి ఒకప్పుడు ప్రసిద్ధి దేవాలయం గా పేరు పొందిన ఆ దేవాలయానికి అప్పట్లో మాన్యం భూములు కేటాయించి సమీపంలోని అగ్రహారం గ్రామం లోని బ్రాహ్మణులకు నైవేద్యాల కోసం కేటాయించినట్లు సమాచారం. ఆ ప్రదేశం ప్రస్తుతం అగ్రహారం బ్రాహ్మణులు ఇతరులకు విక్రయించేసారు. కేవలం మిగిలి ఉన్న శిధిలావస్థలో ఉన్న ఆలయం ఆదరణ కరువైంది. తొందరలో కబ్జాదారులు ఆలయాన్ని కూడా పెకిలించి ఆ స్థలాన్ని కూడా ఆక్రమణ చేసుకునే క్రమంలో ఉన్నారు. కూతవేటు దూరంలో పురావస్తుశాఖ కార్యాలయం ఉన్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు వ్యవహరిస్తుండటం శోచనీయం. రాజామహల్ ప్రాంగణం యధేచ్ఛగా అసాంఘిక కార్యక్రమాలకు నిలయమైంది. సిబ్బంది చూసిచూడనట్లు వ్యవహరిస్తుండటంతో స్థానికులు విరుచుకుపడుతున్నారు. వీటి అన్నిటికీ ఆ శాఖ అధికారి ఇస్తున్న సమాధానం ఒక్కటే సిబ్బంది కొరత. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నప్పటికీ మన జాతి సంస్కృతిని చాటే సంపదను కాపాడుకోడానికి కేంద్ర ప్రభుత్వం పురావస్తు శాఖకు పుష్కలంగా నిధులు మంజూరు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఇది ఇలా ఉండగా రాయల కోట సందర్శకుల కోసం సందర్శకులను విశేషంగా ఆకర్షించేకోటానికి అప్పట్లో మూడు కోట్లు రూపాయలు వెచ్చించి నిర్మించిన లైటింగ్ షో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిని మూతపడింది. ప్రస్తుతం లైటింగ్ షో లేని కారణంగా పర్యాటకులు అంతంత మాత్రమే వస్తుండటం విశేషం. కోట కు వెళ్లే రహదారిలో వీధిలైట్లు సైతం ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమయ్యారు. ఉన్న లైట్లు వెలగక రహదారి అంతా కారు చీకట్లు అలుము కొని రాత్రిపూట ఈ రహదారి నుండి వెళ్ళటానికి పర్యాటకులు భయాందోళనకు గురవుతున్నారు. పరిస్థితి మరీ దారుణంగా వున్నా అదీకారుల్లో మాత్రం స్పందన లేదు.ఏది ఏమైనా ప్రపంచానికి ఉపయోగపడే అధునాతన సాంకేతిక పరిజ్ఞానం మనదేశ ప్రాచీన శిల్పాలు, గ్రంథాలల్లో నిర్థిష్టమై ఉన్నాయన్నది జీవిత సత్యం.చారిత్రాత్మకమైన సంస్కృతికి నిలయమైన దూరంలో పురావస్తుశాఖ కార్యాలయం ఉన్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు వ్యవహరిస్తుండటం శోచనీయం.స్థానిక పురావస్తు శాఖ అధికారి (సిఎ) పర్యవేక్షణ లేకపోవడంతో సదరు అధికారి కార్యాలయంలో వుండగానే రాజామహల్ ప్రాంగణం యధేచ్ఛగా అసాంఘిక కార్యక్రమాలకు నిలయమైంది. సిబ్బంది చూసిచూడనట్లు వ్యవహరిస్తుండటంతో స్థానికులు విరుచుకుపడుతున్నారు. వీటి అన్నిటికీ ఆ అధికారి ఇస్తున్న సమాధానం ఒక్కటే సిబ్బంది కొరత. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నప్పటికీ మన జాతి సంస్కృతిని చాటే సంపదను కాపాడుకోడానికి కేంద్ర ప్రభుత్వం పురావస్తు శాఖకు పుష్కలంగా నిధులు మంజూరు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఇది ఇలా ఉండగా రాయల కోట సందర్శకుల కోసం సందర్శకులను విశేషంగా ఆకర్షించేకోటానికి అప్పట్లో మూడు కోట్లు రూపాయలు వెచ్చించి నిర్మించిన లైటింగ్ షో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిని మూతపడింది. ప్రస్తుతం లైటింగ్ షో లేని కారణంగా పర్యాటకులు అంతంత మాత్రమే వస్తుండటం విశేషం. కోట కు వెళ్లే రహదారిలో వీధిలైట్లు సైతం ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమయ్యారు. ఉన్న లైట్లు వెలగక రహదారి అంతా కారు చీకట్లు అలుము కొని రాత్రిపూట ఈ రహదారి నుండి వెళ్ళటానికి పర్యాటకులు భయాందోళనకు గురవుతున్నారు. పరిస్థితి మరీ దారుణంగా వున్నా అదీకారుల్లో మాత్రం స్పందన లేదు.ఏది ఏమైనా ప్రపంచానికి ఉపయోగపడే అధునాతన సాంకేతిక పరిజ్ఞానం మనదేశ ప్రాచీన శిల్పాలు, గ్రంథాలల్లో నిర్థిష్టమై ఉన్నాయన్నది జీవిత సత్యం.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో

సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర - చౌడేపల్లి : వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు రవిచంద్రన్ ఆదేశాన్ని ప్రకారం డాన్ టు డిస్క్ ప్రోగ్రాం అనగా సూర్యుడు ఉదయించినప్పటి నుంచి అస్తమించే వరకు సేవలు చేయడం లోభాగంగా చౌడేపల్లెలో వాసవి- వనిత క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక పాఠశాల నందు నాలుగు నుంచి 5వ తరగతి పిల్లలకి నోట్ బుక్స్, స్టేషనరీ కిట్స్, బ్లైండ్ పీపుల్స్ కిట్లు ఉచితంగా అందించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వరదరాజులు రీజియన్ చైర్మన్ బాలాజీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రమ్య రమేష్ ఎం ఇ ఓలు కేశవ రెడ్డి తిరుమలమ్మ ప్రధానోపాధ్యాయుడు జగన్మోహన్ రెడ్డి వాసవి క్లబ్ వనిత క్లబ్ అధ్యక్షులు రామ్ కుమార్, ఉషారాణి కార్యదర్శులు శ్రీనాథ్, పుష్పలత కోశాధికారులు లోకేష్, లలిత కుమారి వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

డయేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - చౌడేపల్లి : డయేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో శివప్రసాద్ అన్నారు శనివారం స్థానిక పరిపాలన భవనంలో డయేరియా వ్యాధి పట్ల మండలంలోని కార్యదర్శులు సచివాలయ అధికారులు ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఏఎన్ఎంలకు డయేరియా వ్యాప్తి నిర్మూలన పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు వ్యక్తిగత సుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడే డయేరియా వ్యాధి నిర్మూలించవచ్చునని ఆయన అన్నారు త్రాగునీరు క్లోరినేషన్ మరుగుదొడ్ల వాడకంపై ప్రజలందరికీ అవగాహన కల్పించి వ్యాధి నుంచి దూరం చేయాలని ఆయన కోరారు ఈ సమావేశంలో మండల వైద్యాధికారి పూజ ఆర్డబ్ల్యూఎస్ జేఈఈ రియాజ్ వల్లి ఎంఈఓ కేశవరెడ్డి మండలంలోని కార్యదర్శులు సచివాలయ అధికారులు ఏఎన్ఎంలు ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

రాజనాల బండపై సత్య ప్రమాణాల జోరు

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని రాజనాల పండుగ శనివారం సత్యప్రమాణాల జోరు కొనసాగింది ఈ ప్రాంతం నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి రాజనాలపై వెలసిన ప్రసన్న ఆంజనేయస్వామికి విశేష పూజలు నిర్వహించారు కొందరు సొమ్ము పోగొట్టుకున్న వారు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయాన్నే అభిషేకము అలంకరణ గావించారు సత్య ప్రమాణాలకు వచ్చిన భక్తులు స్వామి వారి మహిమలు తెలుసుకొని ప్రమాణాలు చేశారు ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు స్థానికులు భక్తులు పాల్గొన్నారు.

నీట్ స్కాం పై ప్రధాని మోది స్పందించాలి

ఎన్.టి.ఏ ను(నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) ను రద్దు చేయాలి

ప్రశ్నా పత్రాల లీకేజీని అరికట్టాలి

విశాలాంధ్ర -తిరుపతి: నీట్ స్కాంకు పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి అని నినాదాలిస్తూ (ఆల్ ఇండియా సేవ్ ఎడ్యుకేషన్) కమిటీ అధ్వర్యంలో స్థానిక దండి మార్చ్ విగ్రహం వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఎడ్యుకేషన్ కమిటీ రాష్ట్ర సెక్రటేరియట్ మెంబర్ ఏ.హరీష్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో విద్యార్థులకు పరీక్షల గురించి మనకి బాత్ లో పరీక్ష పే చర్చ నిర్వహించే ప్రధాని మోదీ విద్యార్థుల రాసే పరీక్ష పేపర్ల లీకుకు సంబంధించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. సుమారు 24 లక్షల మంది విద్యార్థులు ఎంతో కష్టపడి, శ్రమతో పరీక్షలు రాస్తే ఎన్.టి.ఏ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ యొక్క నిర్లక్ష్యం కారణంగా విద్యార్థుల శ్రమ బుగ్గి పాలయిందని అన్నారు. మొదట్లో నీట్ పరీక్ష నిర్వహణలో ఎటువంటి అవినీతి, అక్రమాలు జరగలేదని బుకాయించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, తర్వాత జరిగిన పరిణామాల అక్రమాలు జరిగిన మాట నిజమేనని ఒప్పుకోక తప్పలేదు. దీనికి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పౌర చైతన్య వేదిక కార్యదర్శి జి.ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ విద్యా వ్యాపారీకరణ, కార్పొరేటీకరణ, ఫలితంగానే నీట్ స్కాం లాంటి సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. తమ పిల్లలకు లక్షల రూపాయల ఫీజులు కట్టి చదివించిన లక్షలాదిమంది తల్లిదండ్రుల వేదనకు ఎన్.టి.ఏ మరియు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. ఎన్.టీ. ఏ ను రద్దు చేసి మెడికల్ ఎంట్రెన్స్ పరీక్షల నిర్వహణను రాష్ట్రాలకు అప్పగించాలి. అని డిమాండు చేశారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు చొరవతో కమిటీ వేసి నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, అమీనా, నవీన్, ఉన్నతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలు

పాఠశాలల్లోనే ఉండాలి

: నాగరాజు రెడ్డి

విశాలాంధ్ర - చౌడేపల్లి : బడి ఈడు పిల్లలు పాఠశాలల్లోనే ఉండాలని స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు రెడ్డి అన్నారు శనివారం నేను బడికి పోతా కార్యక్ర మంలో భాగంగా పట్టణంలో ర్యాలీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపి వారి బావగారు వివిధ స్థాయిలో నిలిచిపోయిన విద్యార్థులను మరల బడిలో చేర్పించుకొని వారికోసం బ్రిడ్జి కోర్సు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు ప్రభుత్వ పాఠ శాలల్లో విద్యార్థులకు అన్ని వసతులు సమకూరుతున్నాయని కార్పొరేట్ కు దీటుగా సకల మౌలిక వసతులు కల్పించబడుతున్నాయన్నారు ప్రభుత్వం విద్యార్థులకు అందించే పథకాలను తల్లిదండ్రులకు వివరించి ప్రతి ఒక్కరిని బడిలో చేర్పించే బాధ్యత చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళి ఈశ్వర్ సుధాకర్ రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం

తిరుపతి అర్బన్ మండల విద్యాశాఖ అధికారి కే. బాలాజీ

విశాలాంధ్ర -తిరుపతి: స్థానిక తిరుపతిలోని నగరపాలక ప్రాథమిక పాఠశాల, పట్నూలు వీధి పాఠశాలలో విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్ లను పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి కే. బాలాజీ గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం , విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. నిరంతరం పాఠశాలు పర్యవేక్షిస్తూ విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంపునకు కృషి చేసే విధంగా ఉపాధ్యాయులకు సూచనలు, సలహాలు ఇస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న విద్యా సామాగ్రి, పోషక విలువలు కలిగిన కోడిగుడ్డు, చిక్కి, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాల గురించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యా యులు బి. మునికృష్ణ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య, స్నేహపూరిత వాతావరణం, మానసిక, శారీరక ఉల్లాసానికి అవసరమైన క్రీడలు విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పాటు అందిస్తాయని తెలిపారు. అనంతరం ఎంఈఓ బాలాజీ గారి చేతుల మీదుగా విద్యార్థులకు విద్యా సామాగ్రి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జయంతి, హేమ మాధురి ,కృష్ణవేణి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మురుగు కాలువలు శుభ్రం చేసిన బొల్లినేని

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరి మాజీ సర్పంచ్, టీడీపీ నేత బొల్లినేని జగన్నాథంనాయుడు శుక్రవారం తమ గ్రామంలో మురుగు కాలువలు స్వయంగా శుభ్రం చేశారు. రాచగున్నేరిలో మురుగు కాలువలు చెత్తతో నిండిపోయి అపరిశుభ్రంగా ఉండడం గమనించిన బొల్లినేని జగన్నాథం నాయుడు పనికి ఉపక్రమించారు. గ్రామంలోని వీధుల్లో చెత్త, మురుగు కాలువలు శుభ్రం చేసుకుంటూ ఉంటే వ్యాధులు ప్రబలవని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా గ్రామాల్లో పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చూడాలన్నారు. ప్రజలు తమ ఇళ్ల వద్ద ఉన్న చెత్తను తొలగించి అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించాలని గ్రామస్తులకు తెలియజేశారు. చెత్తను తొలగిస్తున్న బొల్లినేనికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

ద్విచక్రవాహనం - కారు ఢీ

విశాలాంధ్ర - కార్వేటినగరం: ద్విచక్రవాహనం కారు ఢీకొన్న సంఘటన శుక్రవారం మండల పరిధిలోని ఆర్కేవీబీపేట కూడలి వద్ద చిత్తూరు-పుత్తూరు జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా... కావనూరు గ్రామానికి చెందిన మునిక్రిష్ణ, ప్రేమ్కుమార్ కార్వేటినగరం మీదుగా పల్లిపట్టు వైపు వెళుతూ ముందు వెళుతున్న వాహనాన్ని ఓవర్టేక్ చేయబోయి చిత్తూరు నుంచి కార్వేటినగరం వైపుగా వస్తున్న కారును ఢీకొనడంతో ద్విచక్రవాహనంలో వెళుతున్న మునికృష్ణ, ప్రేమ్కుమార్లకు గాయాలయ్యింది. అదే విధంగా ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి కారు రోడ్డుకు సమీపంలో ఉన్న ఉచిక బోర్డును ఢీకొనడంతో కారు అద్దాలు నుజ్జు నుజ్జు అయ్యాయి. దీంతో సమాచారం అందుకున్న పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన ద్విచక్రవాహన దారులకు పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి 108 వాహనం ద్వారా తరలించడం జరిగింది.

అర్ధరాత్రి పెట్రోల్ పోసి ద్విచక్ర వాహనంపై నిప్పు పెట్టినయువకులు



విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం పాత శానంపల్లె గ్రామస్తుడు శంకరయ్య కు చెందిన ద్విచక్ర వాహనంపై ముగ్గురు యువకులు పెట్రోల్ పోసి ఇప్పంటించిన సంఘటన చోటు చేసుకుంది. బాధితుడు పోలీసులకు ఇచ్చిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శంకరయ్య తన ఇంటి ముంగట వరండాలో, తన తల్లి లక్ష్మమ్మ ఇంటి గేటు బయట శుక్రవారం రాత్రి నిద్రిస్తుండగా చంద్రగిరి రెడ్డి వీధికి చెందిన పృథ్వీరాజ్ నా గురించి రెండు పర్యాయాలు వాకబు చేశారని తిరిగి మూడు గంటల సమయంలో ఉన్నపలంగా నా ద్విచక్ర వాహనం మంటల్లోకి చిక్కుకోవడంతో అకస్మాత్తుగా లేచి వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా వారు పారిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. తనకి పృథ్వీరాజ్ ఎలాంటి పాత గొడవలు లేవని పృథ్వీరాజ్ పాటు మరో ఇద్దరు యువకులు మద్యం మత్తులో వచ్చి ఈ ఘటనకు పాల్పడినట్లు అనుమానంగా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ ప్రమాదంలో తాను వెంటనే నిద్రలేచి మంటలార్పంటంతో ద్విచక్రవాహనం సీటు మాత్రం కాలి నష్టం వాటిల్లింది. ఇదిలా ఉండగా చంద్రగిరి భారత్ నగర్ కు చెంది కాణిపాకం ఆలయంలో డోలు విద్వాంసుడుగా పనిచేస్తున్న కె.దేవరాజులు తన ద్విచక్ర వాహనాన్ని యధావిధిగా శుక్రవారం మధ్యాహ్నం చంద్రగిరి బైపాస్ రహదారి రాయలపురం పంచాయతీకి వెళ్లే దారిలో పార్కింగ్ చేసి తను కాణిపాకం ఆలయంలో విధులకు హాజరయ్యారు. శనివారం మధ్యాహ్నం విధులు ముగించుకుని వచ్చి చూడగా తన ద్విచక్ర వాహనం కనిపించలేదని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన వాహనాన్ని దొంగిలించుకుని వెళ్లినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ రెండు ఘటనలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చంద్రగిరి చరిత్రకారుడికి స్వాగతం పలుకుదాం రండి

- మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు

విశాలాంధ్ర - చంద్రగిరి: గత 30 సంవత్సరాల కాలన్ని నిజం చేసి చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ (ఎన్డీఏ కూటమి) అభ్యర్థిగా 44 వేల మెజారిటీ 57% ఓట్లతో ఘన విజయం సాధించి చంద్రగిరి కోటపై తెలుగుదేశం పార్టీ జెండాను రెపరెపలాడించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులుగా పులివర్తి నాని ప్రమాణం స్వీకారం చేసి చంద్రగిరి నేలపై అడుగు పెడుతున్న సందర్భంగా తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల కుటుంబ సభ్యులందరూ మన నాయకుడికి స్వాగతం పలకటానికి ఆదివారం రేణిగుంట విమానాశ్రయానికి భారీ సంఖ్యలో తరలి రావాలని తెలుగుదేశం పార్టీ మండల కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం రేణిగుంట విమానాశ్రయం నుండి సాయంత్రం 3.30 గంటల సమయంలో పులివర్తి నాని స్వగృహం రఘునాథ రిసార్ట్స్ కు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తప్పకుండా తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి పార్టీ కుటుంబ సభ్యులందరూ హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.

టిడిపి జిల్లా యువ నేతలకు సన్మానం

విశాలాంధ్ర - నాయుడుపేట రూరల్: ఎన్డీఏ కూటమి,తెలుగు దేశం పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,స్టేట్ యూత్ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ రవి నాయుడు,తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కృష్ణ యాదవ్ లను నాయుడుపేట టిడిపి యువ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్ , తెలుగు యువత నాయకులు నెలవల ప్రసాద్, పెద్ద సబ్బు, గిరి,విష్ణు లు తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కృష్ణ యాదవ్ లకు శాలవాలు కప్పి,సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

- జిల్లా సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు జిల్లా సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ రామచంద్రారెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి మండలం బృందమ్మ కాలనీలో శనివారం 'నేను బడికి పోతా' కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలను బడిలో చేర్పే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలను తలదన్నేలా అన్ని వసతులు కల్పించినట్లు తెలిపారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసిన పిల్లలందరూ సమీప పాఠశాలలో విధిగా తదుపరి తరగతి చేరేలా తల్లిదండ్రులు సహకరించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులను వివరించారు. తల్లిదండ్రులు పిల్లలందరిని తప్పక బడికి పంపేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కాలనీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐఈ కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి, ఏఎస్ఓ రుక్మాంగద, మండల విద్యాశాఖ అధికారులు భువనేశ్వరి, అంబటి బాలయ్య, ఉపాధ్యాయులు భక్తవత్సలం, గుణశేఖర్, సీఆర్ ఎంటీలు దేవిప్రియ, మునిమోహన్, లలిత, గాంధీ, స్వప్న, హేమలత తదితరులు పాల్గొన్నారు.

అచ్చంనాయుడును కలిసిన తడ మండల మత్స్యకార నాయకులు

విశాలాంధ్ర - తడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మరియు మత్స్య శాఖా మంత్రి కింజారపు అచ్చం నాయుడునీ శుక్రవారం రాత్రి తడ మండల మత్స్యకార టీడీపి నాయ కులు మర్యాద పూర్వకంగా కలి శారు . ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మన శ్రీధర్ మరియు మత్స్య కార నాయకులు మంత్రిని దుస్సా లువాలు వేసి అభినందించారు ఈ సందర్భంగా తడ మండలం మత్స్యకార నాయకులు బొమ్మన ఏకాంబరం, వాటంపేడు భాస్కర్, దేశప్పన్, జయపాల్, పరుమన్, సామయ్య ,శివ తదితరులు మంత్రిని కలిసి అభినందించారు.

బహిరంగ ప్రదేశాలలో మద్యపానం నిషేధం

అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు : శ్రీకాళహస్తి డిఎస్పి ఉమామహేశ్వర రెడ్డి

డిగ్రీ కళాశాల క్రీడామైదానం పరిశుభ్రం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని శ్రీకాళహస్తి డిఎస్పి ఉమామహేశ్వర రెడ్డి తెలిపారు. తిరుపతిజిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల క్రీడామైదానని పురపాలక సంఘం సిబ్బందితో కలిసి శ్రీకాళహస్తి డిఎస్పి ఉమామహేశ్వర రెడ్డి, టూ టౌన్ సిఐ రారాజు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శుభ్రపరిచారు. ఈ సందరభంగా డీఎస్పీ ఉమామహేశ్వర రెడ్డి మాట్లాడుతూ బహిరంగ మద్యపానం సేవించడం వల్ల అనేక గొడవలు జరుగుతాయని, ఈ నేపథ్యంలో, ఎక్కడ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. కాళహస్తిలో 17 బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న ప్రదేశాలను గుర్తించి అక్కడ ఉన్న మద్యం బాటిల్లను, చెత్తాచెదారాన్ని శుభ్రపరుస్తూ, ఆ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని, మద్యం తాగే వ్యక్తులు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకూడదని తెలియజేశారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ పోలీసులకు దొరికితే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. వాకర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ క్రీడా మైదానంనందు రాత్రి సమయంలో కొంతమంది ఆకతాయిలు మద్యం సేవిస్తూ, ఈ ప్రాంతాన్ని అపరిశుభ్రం చేస్తున్నారని, పోలీసులు దీనిపై పటిష్టమైన చర్య తీసుకొని, నేడు ఈ క్రీడా మైదానాన్ని శుభ్రపరిచి, ఇకపై బహిరంగ ప్రదేశాలు మద్యం తాగే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని చెప్పడం సంతోషతగ్గ విషయమన్నారు. తాము ఈ ప్రాంతం నందు తమ పోలీసుల ఆధ్వర్యంలో అసోసియేషన్ తరపున హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. పురపాలక సంఘం సిబ్బంది సహాయంతో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న స్థలాలను గుర్తించి, వాటిని పరిశుభ్రం చేస్తున్న పోలీసు వ్యవస్థకి , పరిపాలన సిబ్బందికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

24న సోమవారం కలెక్టరేట్‌లో మీకోసం

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ

జిల్లా స్థాయి అధికారులు అందరూ తప్పని సరిగా హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ ధ్యాన చంద్ర

విశాలాంధ్ర- తిరుపతి : ఈ నెల 24 న సోమవారం తిరుపతి కలెక్టరేట్ లో మీకోసం-ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉ.10 గం.ల నుండి మ.1 గం.వరకు నిర్వహించ నున్నట్లు, ఈ మీకోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇకపై ప్రతి సోమవారం సదరు మీకోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించబడుతుంది అని జిల్లా కలెక్టర్ ధ్యాన చంద్ర హెచ్ఎం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే డివిజన్, మండల కార్యాలయాల్లో, తహసిల్దార్, ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయాలలో సంబంధిత అధికారులు విధిగా పాల్గొనాలని కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

రేపు ఎస్వీయే డిగ్రీ కళాశాలలో

ఉద్యోగ మేళా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్వీయే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ఈ నెల 24వ తేదీ సోమవారం జేకేసీ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత తెలిపారు. ఈ మేరకు ఆమె శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీలో జూనియర్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగం కొరకు బీయస్సీ చదివిన వారు అర్హులని... ఎంపికైన వారికి వార్షిక వేతనం రూ.2 నుంచి రూ.3లక్షలు ఉంటుందన్నారు. జీతంతో పాటు అలవెన్సులు కూడా ఉంటాయన్నారు. ఇక శ్రీ సిటీలోని ఎన్ ఇన్ స్ట్రుమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఆటో మొబైల్స్ కంపెనీ వారు కూడా ఈ ఉద్యోగమేళాలో పాల్గొంటారన్నారు. అర్హులై ఆసక్తి గల వారు ఈ ఉద్యోగమేళాలో పాల్గొనాలని శ్రీలత కోరారు. మరిన్ని వివరాలకు 80744617229, 9440502338 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని ఆమె కోరారు.

కుప్పం చంద్రబాబు పర్యాటనా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్ పి

విశాలాంధ్ర - కుప్పం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం రెండు రోజులు ఈ నెల 25, 26 తేదీల పర్యటన లో భాగంగా సందర్శించే ప్రదేశాలయిన శాంతి పురం మండలం చెల్దిగానిపల్లి, చిన్నారి దొడ్డి వద్ద హంద్రీనీవా కాలువ ను శనివారం జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్, ఎస్ పి మణికంఠ చందోలు పరిశీలించారు. హంద్రీనీవా కాలువ వద్ద ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం అవసరమైన కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు తో పాటు ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కుప్పం డిగ్రీ కళాశాలను పరిశీలించారు. జిల్లా ఎస్పీ ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా భద్రతా ఏర్పాట్లపై పరిశీలించారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారులు సంబంధిత అధికారులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

హిందూ ధర్మ సేవా సంఘం అభివృద్ధికి 25వేల వితరణ

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి పాతిక వేలరూపాయలను కోటూరు సాయిరాం తులసి దంపతులు అందజేశారు.బ్రాహ్మణ వీధిలోని శిరిడి సాయిబాబా మందిరంలో గురువారం హిందూధర్మ సేవాసంఘం కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ,మునిరాజా,కృష్ణారావు లకు అందజేశారు. వస్త్ర వ్యాపారంలో నాయుడుపేట పట్టణంలో ప్రఖ్యాతి చెందిన సాయిరాం దంపతులు పలు సేవా కార్యక్రమాలలో స్వచ్ఛందంగా పాలుపంచుకుంటూ ఉంటారు. వీరిని పలువురు అభినందించారు.

పెద్దపంజాణి మండల కేంద్రంలో

ప్రభుత్వ నూతన జూనియర్ కళాశాల అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర - పెద్దపంజాణి : పెద్దపంజాణి మండల కేంద్రంలో స్థానిక ఉన్నత పాఠశాల లోనే ఈ విద్యా సంవత్సరం నుండి జూనియర్ కళాశాల అడ్మిషన్లు ప్రారంభిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేషవపిళ్లై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పెద్దపంజాణికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేశారని ఈ విద్యా సంవత్సరం ఎంపీసీ సీఈసీ గ్రూపులు అందుబాటులో ఉంటాయన్నారు కావున తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించి కళాశాల అభివృద్ధికి దోహదపడాలన్నారు.

వీధి లైట్లకు మరమ్మతులు

హర్షం వ్యక్తం చేసిన వార్డు ప్రజలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి :

ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు 20వ వార్డు మీర్జా ఆధ్వర్యంలో సుమారు (20 స్ట్రీట్ లైట్లు) వీధి దీపాలు మరమ్మత్తుల కార్యక్రమం శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా వార్డులోని సభ్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎన్ని సార్లు అర్జీలు పెట్టినా, అధికారులకు చెప్పినా కనీసం పట్టించుకునే పాపాన పోలేదని వాపోయారు. ఈరోజు వార్డులోని మీర్జా కి తెలపగా వారు తక్షణమే స్పందించి మునిసిపల్ అధికారుల సహాయంతో మరమ్మతులు కార్యక్రమం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా వార్డులోని సభ్యులందరూ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి, మీర్జా కి కృతజ్ఞతలు తెలిపారు.

పేద కుటుంబానికి చేయూత

విశాలాంధ్ర-చిల్లకూరు: చిల్లకూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో ప్రాణాలుకోల్పో యిన బాపనపాటి ఆనందయ్య సతీమణి లక్ష్మమ్మ కు రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు మరియు నిర్వాహకులు రాజనేని శ్రీనివాసులు నాయుడు శనివారం తమ ప్రతినిధి బాబు ద్వారా 10 వేల రూపాయల ఆర్థికసాయం అందచేసారు. నిరుపేద కుటుంబానికి భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని భరోసా కల్పించారు. గ్రామస్తులు, బంధువులు రాజనేని దాతృత్వం పట్ల హర్షంవ్యక్తంచేశారు.

విద్యుత్‌శాఖమంత్రికి ఇంటూరి శుభాకాంక్షలు

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: అద్దంకి శాసనసభ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ని శనివారం మర్యాద పూర్వకంగా కలసి శాలువా బొకే తో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు.

వెంకన్నపాలెం సర్పంచ్‌ను పరామర్శించిన మేకపాటి

విశాలాంధ్ర-ఉదయగిరి: దుత్తలూరు మండలం వెంకన్నపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ టి. పెదవెంగయ్య సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి శనివారం వెంకన్నపాలెం లోని సర్పంచ్ వెంగయ్య నివాసం కి చేరుకుని కుటుంబ సభ్యుల ని పరామర్శించారు. అన్ని వేళల ఆ కుటుంబం కి అండగా ఉంటామని తెలిపారు. ఆయన వెంట దుత్తలూరు మండల పార్టీ అధ్యక్షులు దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంతిరెడ్డి జయ సింహ రెడ్డి సీనియర్ నాయకులు తుమ్మల వెంగయ్య చౌదరి, వెంకటరెడ్డి,టి. మాల్యాద్రి ,అన్నంరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

డయేరియా నివారణపై చర్యలు తీసుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర-ఉదయగిరి: డయేరియా నివారణ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాల యంలో డయేరియా నివారణ మాసోత్సవాలపై జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ విద్యా వైద్య ఆర్ డబ్ల్యుఎస్ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జులై ఒకటో తేదీ నుంచి 30వ తేదీ వరకు జరిగే డయేరియా నివారణపై తీసుకోవాల్సిన చర్యలు, తదితర ప్రణాళికలు తయారుచేసి జిల్లా అధికారులకు నివేదిక అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఈవోపీఆర్డి వైద్య ఆరోగ్య ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వార్ల కళ్యాణం

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రం నందు శనివారం సందర్భంగా ఉదయం గం.4 అభిషేకం గం.10.30. కి స్వామి వార్ల కళ్యాణోత్సవం,సాయంత్రంగం.5.30. లకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామివారికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు, వేదపండితుల మంత్రోచ్ఛరణలతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్రదీపాలంకరణ సేవ (ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించడమైనది భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా, అన్నదానం మొదలగు కార్యక్రమాలు ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కే.విజయ సాగర్ బాబు ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగింది. జేష్ఠ పౌర్ణమి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు సాయంత్రం 6.00 గం లకు తిరుచ్చి క్షేత్రోత్సవం అత్యంత వైభవముగా నిర్వహించడంజరిందింది

ఒక చేత్తో పుస్తకాన్ని మరొక చేత్తో గురువు చేయి పట్టుకుంటే

ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు : ఆచార్యసుందరవల్లి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం రాత్రి నేను బడికి పోతా కార్యక్రమం లో భాగంగా బడి ఉత్సవం మరియు పాఠశాలకు 105 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప కులపతి ఆచార్య జి. యం సుందరవల్లి విచ్చేసి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి భాయి చిత్ర పటాలకు పుష్పాంజలి ఘటించి మాట్లాడుతూ రాష్ట్రపతి అవార్డు గ్రహీత అయిన ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు ని ప్రత్యేకంగా అభినందించారు.పిల్లలందరూ ఒక చేత్తో పుస్తకాన్ని మరొక చేత్తో గురువు చేయి పట్టుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చునని హితవు పలికారు. తల్లిదండ్రులు కూడా పిల్లల మానసిక మరియు వ్యక్తిత్వ వికాసం పెంపొందేలా చిన్న పిల్లల స్థాయి నుంచి జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఈ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి మరియు మౌలిక సదుపాయాల కల్పన లో తోడ్పాటు అందించిన దాతలను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం నవోదయ విద్యాలయ సమితి -2024 , వి పి ఆర్ విద్య -2024 లో సీట్లు సాధించిన ఆరు మంది విద్యార్థులకు సర్టిఫికెట్, మెడల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ. ఆర్.యస్. అధికారి డాక్టర్ ఉషా కిరణ్,ఏ యం ఓ. జి సుధీర్ బాబు, డిప్యూటీ ఈ ఓ. కె.ప్రసన్న లక్ష్మీ 20 వ డివిజన్ కార్పొరేటర్ చేజర్ల మహేష్ బాబు, డాక్టర్ కె.సునీత మరియు అధ్యాపకులు యం ఈ ఓ లు అబ్దుల్ హమీద్, మురళీధర్,బిటిఏ నాయకులు మాసాప్రసాద్, పి. వేణుగోపాల్, ఆదినారాయణ, విద్యార్థులు తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి

కలుషిత మంచినీటి

బావిని పరిశీలించిన సీఈఓ,డిపిఓ

విశాలాంధ్ర - అనంతసాగరం : అనంతసాగరం మండల కేంద్రంలో అతిపురాతన బట్టేపాడు మంచినీటి బావి ప్రక్కనే ప్రవహిస్తున్న కాలువలోని కలుషిత నీరు బావిలోకి చేరడంతో అత్యధిక మోతాదులో అలుషిత వ్యర్థాలు ఉన్నట్లు గతంలో వచ్చిన వార్తలకు ప్రజలను అప్రమత్తం చేసే దిశగా స్వయంగా నెల్లూరు జడ్పీ సీఈవో రామ నాయుడు,జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత రెడ్డి, శనివారం స్థానిక గ్రామంలోని బట్టేపాడు మంచినీటి బావిని పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఓ సుస్మిత రెడ్డి మాట్లాడుతూ బావి ప్రక్కనే ఉన్న కాలువలోని కలుషిత నీరు బావిలోకి నీరు లిక్ కాకుండా కొంత దూరం పైపులు వేసి కాంక్రీట్ తో బ్లాక్ చేసి ఉన్నారని, దీనివల్ల చూసేదానికి నీరు సేఫ్ గా ఉన్నప్పటికీ , నీటిలో ఏమైనా బ్యాక్టీరియా కాలుష్యం ఉందో లేదో నీటి శాంపిల్ ను ఆర్డబ్ల్యూఎస్ వారు తగు పరీక్షలకు పంపిచారని తెలిపారు. గ్రామ ప్రజలు కొన్ని దశాబ్దాల కాలం నుండి ఆ బావినీటినే తాగడానికి ఇష్టపడుతున్నందున, బావినీటిని కాచి చల్లార్చిన తర్వాతే త్రాగాలని, లేకుంటే కలుషిత నీటి వల్ల నీ ఈ నీటిని వాడే కుటుంబాలకు అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని గ్రామ ప్రజలకు ఆరోగ్యపరమైన కౌన్సిలింగ్ ఇచ్చారు.అనంతరం గ్రామంలోని పలు మినరల్ వాటర్ ప్లాంట్లలో వాటర్ టెస్ట్ చేసి టీడీఎస్ లెవల్ ఎంతుందో వివరాలతోపాటు కెమికల్ అండ్ బయలాజికల్ రెసియో తెలపాలని స్థానిక కార్యదర్శికి పలు సూచనలు చేస్తూ, సోమవారం నుండి కేంద్ర ప్రభుత్వ సూచనలతో 'నో డయేరియా' ప్రోగ్రాం స్పెషల్ డ్రైవ్ ప్రారంభిస్తామని, జిల్లాలోని అన్ని మండలాలలో ప్రతి పంచాయతీ రిగ్గింగ్ వాటర్ సోర్సెస్ టెస్ట్ కిట్ల ద్వారా జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించి బయోలాజికల్ కాలుష్యం నిర్ధారణ కొరకు పలు టెస్టు చేయాలని చెప్పారన్నారని తెలుపుతూ,గ్రామాలలో మురికి నీరు నిల్వ ఉంచకుండా చర్యలు తీసుకుంటూ మంచినీటి ట్యాంకులలో క్లోరినేషన్ చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. మండల తాహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ లు, ఐసిడిఎస్ , వైద్య అధికారులు అందరూ ఒక టీం గా కలిసి సోమవారం నుండి గ్రామాలలో ప్రతి ఇంటికి డోర్ టు డోర్ సర్వే చేస్తూ ప్రజల్లో అవగాహన కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ నారాయణ, పంచాయతీ సెక్రెటరీ, గ్రామ సర్పంచ్ శోభ, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సమాజంలో సహకార బ్యాంకుల పాత్ర కీలకం

బిఎస్ రాంబాబు ఏఐబిఈఏ నాయకులు

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : సమాజంలో సహ కార బ్యాంకుల పాత్ర చాలా కీలకమైనదని ఏఐబిఏ నాయకులు రాంబాబు అన్నారు. ఐబీఏ అనుబంధ సంఘమైన సహకార బ్యాంకు ఉద్యోగుల రాష్ట్రస్థాయి సమావేశాలు శనివారం నెల్లూరులోని ఓ ఫంక్షన్ హాల్లో ప్రారంభం అయ్యాయి. రెండు రోజులు జరిగే ఈ సమావేశాల సందర్భంగా ప్రారంభ ఉపన్యాసం చేసిన రాంబాబు మాట్లాడుతూ సహకార రంగాన్ని బలోపేతం చేయడానికి బ్యాంకు ఉద్యోగులలో ముఖ్యంగా బ్యాంకు ఉద్యోగులలో మన సంఘం యొక్క సభ్యత్వాన్ని పెంచాలని అలా చేసిన నాడే సంఘం పటిష్టమవుతుందని సంఘం పటిష్టమైన నాడే మన సమస్యలను పోరాటం చేసి సాధించుకోవచ్చునన్నారు. అందుకు ఉదాహరణ ఏఐబిఈఏ జాతీయ బ్యాంకులు తమ పోరాటాల ద్వారా తమ జీతభత్యాలను పెంచేందుకు మేనేజ్మెంట్‌తో ఒప్పందానికి రావడం జరిగిందని మార్చి 8 తేదీ జరిగిన ఈ ఒప్పందాలతో ఇటు ఎల్ఐసి ఉద్యోగులకు కూడా ఎల్ఐసి చైర్మన్ ఈ యాజమాన్యం వారి జీతాలు పెంచేందుకు ఒక అంగీకారానికి వచ్చాయన్నారు. ఇది బ్యాంకు ఉద్యోగుల సంఘం ఏఐబిఈఏ యొక్క పోరాట ఫలితం. అందుకు కారణం బ్యాంకు ఉద్యోగుల సంఘంలో పటిష్టమైన సంఘంగా ఉండటమే అనని అందుకే సహకార బ్యాంకు ఉద్యోగుల సంఘాల్లో కూడా ప్రతి ఒక్కరూ సభ్యులై ఈ సంఘాన్ని పటిష్టం చేసిన నాడు మన సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం ఉందని దానిపైన ఈ రెండు రోజులు జరిగే ఈ సమావేశాలలో సుదీర్ఘమైన చర్చలు జరిపి ఒక నిర్దిష్టమైన పోరాట కార్యాచరణను రూపొందించుకోవాలని అన్నారు ప్రభుత్వాలు మారాయి అయినా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నో విధాలుగా బ్యాంకింగ్ రంగాన్ని ప్రైవేటు పరం చేయాలనే ఆలోచనను యూనియన్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఏది ఏమైనా సంఘాన్ని పటిష్ట పరచాలంటే సభ్యత్వము చాలా అవసరం అన్నారు. అలాగే సహకార బ్యాంకు లు సమాజంలో ఒక కీలకమైన పాత్ర వహిస్తున్నాయని వాటిని పటిష్టం పంచుకోవాల్సిన అవసరం ఉద్యోగుల పైన ఉన్నది అని ప్రభుత్వాలు మారిన ఉద్యోగులు పటిష్టమైన పోరాటపటిమితో నిలబడిన నాడు ఈ సహకార రంగానికి ఈ ఎటువంటి ఢోకా ఉండదని రాంబాబు అన్నారు. ఈ సమావేశంలో సహకార బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు మాధవరావు, రాధాకృష్ణమూర్తి కెవిఎ్రవికుమార్,రామానాయుడు జాతీయ బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు ఉదయ్ కుమార్, సుమన్, టీ రామారావు, వైఎస్ఆర్ కె ప్రసాద్, జి నారాయణరెడ్డి, ఎన్ ఉషారాణి, వై దయాకర్ రెడ్డి, సిహెచ్ శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, హరిత,వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో ఏపీ హెూంమంత్రి అనిత

విశాలాంధ్ర – తిరుమల : తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం రాష్ట్ర హెూం శాఖామంత్రి వంగలపూడి అనిత మంత్రి హెూదాలో శనివారం రాత్రి తొలిసారి తిరుమలకు చేరుకున్నారు. శ్రీ పద్మావతి అతిథి గృహాల ప్రాంతంలోని గాయత్రి నిలయంలో హెూం మంత్రి అనితకు టీటీడీ ఓ ఎస్ డి సత్రే నాయక్ స్వాగతం పలికి బస ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనం సమయంలో ఆమె తన కుటుంబ సభ్యులతో తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారు.

నేడు మడకెద్దులు పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర –తిరుపతి: కథారచయిత పేరూరు బాలసుబ్రమణ్యం మడకెద్దులు కథలు పుస్తకం నేడు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని గ్రంథాలయం సెమినార్ హాల్ లో ఉదయం 10 గంటలకు ఆవిష్కరించనున్నట్లు తెలుగు భాషోద్యమ సమితి అధ్యక్ష, కార్యదర్శులు తమటం రామచంద్రా రెడ్డి, ఆకుల మల్లేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పుస్తకావిష్కరణకు భూమన్, మధురాంతకం నరేంద్ర, పుట్టా పెంచలదాసు, సాకం నాగరాజ, గంగవరం శ్రీదేవి, జిల్లేళ్ళ బాలాజీ తదితరులు హాజరుకానున్నారని, కవులు, రచయితలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

కార్యకర్తకు గంజి మాధవయ్య పరామర్శ

విశాలాంధ్ర–పుత్తూరు టౌన్ : పుత్తూరు రూరల్ మండలం తడుకు గ్రామపంచాయతీ టీ.ఆర్.కండ్రిగ కాలనీకి చెందిన టీడీపీ కార్యకర్త ఎం.ఎస్.ఎం.రవి అనారోగ్యం బారిన పడటంతో పుత్తూరు మాజీ ఎంపీపీ, చిత్తూరు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు గంజి మాధవయ్య పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు. ఆయన వెంట తడుకు సర్పంచ్ బొబ్బిలి యాదవ్, పుత్తూరు రూరల్ మాజీ అధ్యక్షుడు కరుణా యాదవ్, మాజీ ఎంపీటీసీ ఆదిమందడి, టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

విశాలాంధ్ర – రేణిగుంట : శ్రీరామలో అంతర్జాతీయ యోగా దినోత్సవంను కళాశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. రేణిగుంట మండలం కరకంబాడి – తిరుపతి రహదారిలో ఉన్న శ్రీరామ ఇంజనీరింగ్ కాలేజ్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ని పురస్కరించుకొని కళాశాల ఉమెన్ ఎంపౌరుమెంట్ సెల్, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ మరియు జాతీయ సేవ విభాగం ఆధ్వర్యంలో యోగ ఫర్ ఉమెన్ ఎంపవర్మెంట్ అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.కె. జయచంద్ర కార్యక్రమమునుద్దేశించి ప్రసంగిస్తూ మన దినసరిలో యోగాను కలుపుకోవాలని, మనసు మరియు శరీరం ఆరోగ్యంగా ఉండాలి అంటే అందరూ రోజు యోగ చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథి గా తిరుపతికి చెందిన అష్టాంగ యోగ వ్యవస్థాపకులు ఎం. అమర్నాథ్ విచ్చేసి కళాశాల లోని మహిళ సిబ్బంది మరియు విద్యార్థినులకు వారికి ఉపయోగకరమైన ఆసనాలు, యోగ నేర్పించి వారి దగ్గర చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం. రామిరెడ్డి, డైరెక్టర్స్ మన్నెం. రామసుబ్బారెడ్డి, మన్నెం. అరవింద్ కుమార్ రెడ్డి, కార్యక్రమం నిర్వాహకులు యెస్. చక్రిశ్రీధర్, జి.చంద్రకళ, టి. గ్రీష్మ తదితరులు పాల్గొన్నారు.

బాబు పర్యటనపై చర్చించేందుకు తరలిరావాలి

విశాలాంధ్ర – రామకుప్పం : నాల్గవసారి ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలి పర్యటను తన సొంత నియోజకవర్గమైన కుప్పం కు రానున్న నారా చంద్రబాబు నాయుడు పర్యటన పై చర్చించేందుకు మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులకు, అనుబంధ సంఘాలకు, తరలి రావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి మరియు ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి లు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా శనివారం మండల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈ నెల 25, 26 తేదీలలో తన సొంత నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీతో ఎనిమిదో సారి శాసన సభ సభ్యులు గా గెలిపించి నాల్గవసారి ముఖ్యమంత్రి కుర్చీపై కోర్చోబెట్టినందుకు ఆ సంతోషాన్ని నియోజకవర్గ ప్రజలతో పంచుకుని అదేవిధంగా కృతజ్ఞతలు తెలియజేయడాని వస్తున్న సందర్భంగా నియోజకవర్గ పార్టీ నాయకుల ఆదేశాల మేరకు నేడు ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవాలయ ప్రాంగణంలో సమావేశమై పర్యటన కార్యక్రమాల పై చర్చించేందుకు ప్రతి ఒక్కరూ సమావేశానికి హాజరు కావాలని కోరారు కార్యక్రమంలో ఆంజనేయ రెడ్డి, సీతాపతి, రామకృష్ణప్ప , చలపతి, చిన్నికృష్ణ , నరసింహులు, మహమ్మద్ రఫీ, నియాజ్ అహ్మద్, ఆదిల్ బాషా, మరియు తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సబ్జెక్టుల వారీగా పాఠాలు బోధించాలి

విశాలాంధ్ర – పాకాల : పాఠశాల లో ఉపాధ్యాయులు తరగతి వారీగా కాకుండా సబ్జెక్టు వారీగా పాఠాలు భోధించాలని మండల విద్యా శాఖాధికారి బాబ్జి తెలిపారు. శనివారం మండలంలోని దామల చెరువు ప్రాథమిక పాఠశాల, కొండేపల్లి పాఠశాలలను ఎంఈఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు తరగతి వారీగా పాఠాలు భోధించడం వల్ల ఆ తరగతి విద్యార్థుల సామర్థ్యాల పట్ల మాత్రమే అవగాహన ఉంటుందని అలా కాక సబ్జెక్ట్ వారీగా పాఠాలు భోధించడం వల్ల పాఠశాలలో ఉన్న మొత్తం విద్యార్థుల పట్ల అవగాహన ఉంటుందని అన్నారు..ఉపాధ్యాయులు తాము బోధించే పాఠం పట్ల అవగాహన కలిగి ఉండాలని దాని కోసం ముందుగా ప్రిపేర్ కావాలని సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంతరం అన్ని తరగతులను పర్యవేక్షించాలన్నారు. ఎంఈఓ తరగతిలోని విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ మోహన్, రెడ్డెప్ప, వెంకటస్వామి,ఉపాధ్యాయులు రమేష్ నాయుడు,సుధాకర్,ప్రమీల, లక్ష్మిదేవి, ఖాజా యూసఫ్,చిన్న స్వామి,సి.ఆర్.పి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

జీవితపు కఠిన వాస్తవాలను విప్పి చెప్పిన కథలు ఆఖరి స్నేహితుడు కథా సంపుటని సంస్కృతం

విశాలాంధ్ర –తిరుపతి: విద్యాపీఠం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య గురుమూర్తి అన్నారు.శనివారం సాయంత్రం నగరంలోని ఆఫీసర్ క్లబ్ సమావేశ మందిరంలో తిరుపతి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆఖరి స్నేహితుడు కథ సంపుటిని ఆవిష్కరించి మాట్లాడుతూ రచయిత తిరువాయి పాటి రాజగోపాల్ పెంచిన ఈ కథలు పూలతోట పాఠకులకు సాహిత్య పరిమళాలను పంచుతుందని అన్నారు.ప్రముఖ రచయిత మధురాంతకం నరేంద్ర మాట్లాడుతూ ఆఖరి స్నేహితుడని పేరు పెట్టుకున్నా అందరికీ స్నేహితుడుగా ఆత్మీయ మానవుడొకడు నిర్మించిన కథలచలువ పందిరి ఈ కథా సంపుటి అని విశ్లేషించారు.ఫైనార్ట్స్ అరాడమీ పూర్వ కార్యదర్శి ఆచార్య పి. దేవసేన రాయుడు మాట్లాడుతూ రచయిత తాలూకు జీవితానుభవాల రసాత్మక ఆవిష్కరణే సాహిత్యం అన్నారు.ఎస్వీ యూనివర్సిటీ ఓరియంటల్ స్టడీస్ సంచాలకులు పి. సి. వెంకటేశ్వర్లు పుస్తక సమీక్ష చేశారు.మధ్యతరగతి జీవితాల్లో ని మానవ మనస్తత్వానికి ఈ కథలు అద్దం పండుతాయని కొనియాడారు.సభకు తిరుపతి జిల్లా రచయితల సంఘం కార్యదర్శిమన్నవ గంగాధరప్రసాద్ అధ్యక్షత వహించారు సభకు రచయితలు, సాహితీమిత్రులు, విశ్రాంత బ్యాంకు అధికారులు ' రచయిత తిరువాయిపాటి రాజగోపాల్ ను ఘనంగా సత్కరించారు.సభలో సాకం నాగరాజ , కాంతారావు, కొత్వాలు అమరేంద్ర, తమటం రామచంద్రారెడ్డి, డాక్టర్ నాదెండ్ల శ్రీమన్నారాయణ, పొక్కళ్ళ సుభద్ర, టెంకాయల దామోదరం, జయరాం ప్రసాద్, సోదుం రమణ, సోము ఉమాపతి, సుందరం, అరవ జమపాల్, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల సమీక్ష సమావేశం

విశాలాంధ్ర– పీలేరు : పీలేరు మండల కార్యాలయంలో ఎంపీడీవో మరియు ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ వారు పంచాయతీ కార్యదర్శులు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ తో సమావేశం జరిగినది. వర్షాకాలంలో వస్తున్న సీజనల్ డిసీసెస్ ప్రభల కుండ పారిశు ధ్ద్య పనులపై సమీక్షా సమావేశం జరిగినది ఇందులో త్రాగునీటికి సంబంధించి అన్ని నీటి ట్యాంకులు శుభ్రం చేయడం పైప్ లైన్లు లీకేజీ గుర్తించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయవలయునని మరియు కాలువల యందు దోమల ప్రబలకుండా మురికి నీటి కాలువలు యందు పూడికలు తొలగించి దోమలు వ్యాప్తి చెందకుండా స్ప్రే చేయడం మరియు ప్రతిరోజు వారు తీసుకున్న చర్యలు ఎంపీడీవో కార్యాలయానికి నివేదికలు సమర్పించవలసిందిగా ఎంపీడీవో అందరు కార్యదర్శులుకు ఆదేశించారు.

విదేశీ విద్యకు అంబేడ్కర్ పేరును పునరుద్ధరణ చేయడం హర్షనీయం

విశాలాంధ్ర– పీలేరు :– విదేశీ విద్యకు అంబేద్కర్ పేరును ప్రభుత్వం పునరుద్ధరణ చెయ్యడంపై పీలేరు మాలమహానాడు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని మాలమహానాడు కార్యాలయంలో శుక్రవారం మాలమహానాడు మండల సహాయ కార్యదర్శి దప్పేపల్లి ఆనంద్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, మండల అధ్యక్షులు గుండ్లూరు రవీంద్ర లు సంయుక్తంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు, అలాగే పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విదేశీ విద్యా విధానానికి గత ప్రభుత్వం అంబేద్కర్ పేరును తొలగించడం దురదృష్టకరమన్నారు కొత్తగా ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం విదేశీ విద్యకు అంబేద్కర్ పేరును పునరుద్ధరణ చేసి అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధిగా మరలా పునరుద్ధరణ కొరకు జీవో విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన ఎస్సీ సంక్షేమ పథకాలను, ఎస్సీ కార్పొరేషన్ నిధులను, సబ్ ప్లాన్ నిధులను కొత్తగా ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం పునరుద్ధరణ చేసి ఎస్సీల పురోగతికి కృషి చేయ్యాలని రాష్ట్ర ప్రభుత్వానికి మాలమహానాడు నాయకులు విజ్ఞప్తి చేసారు. ఈ రాష్ట్రంలో దళితుల పరిస్థితులు చాలా దుర్భరంగా ఉన్నాయనే విష్యాన్ని ప్రభుత్వం గుర్తెరిగి గత ప్రభుత్వం దళితులకు నిర్వీర్యం చేసిన రాజ్యాంగ బద్ధమైన హక్కులను, రాయితీలను, అవకాశాలను, నిధులను పునరుద్ధరణ చేయాలని అలాగే గతంలో ఎస్సీలకు చెందినటువంటి 27 సంక్షేమ పథకాలు ఈ ప్రభుత్వం పునరుద్ధించాలని అలాగే ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ నిధులు 100% ఖర్చు చేసేలా చర్యలు తీసుకోవాలని అలాగే బడుగు బలహీన వర్గాల వారి కోసం గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల, వారి అభ్యున్నతి కోసం బ్యాంకుల ద్వారా రుణాలు ఏర్పాటు చేసి ఆయా వర్గాల వారికి ఆర్థిక పరిపుష్టి పెంపొందించేలా మరింత కృషి చేయాలని మాలమహానాడు నాయకులు రాష్ట్ర తెలుగుదేశం ప్రభుత్వాన్ని కోరుతు న్నట్లు తెలిపారు.

సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి పై అవగాహన

విశాలాంధ్ర– పీలేరు:– సికిల్ సెల్ అనిమియా సాధారణ రక్త పరీక్షల ద్వారా తెలుసుకునే ఆరోగ్య సమస్యల్లో ఒకటని పి.హెచ్. సి, తలుపుల వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ అన్నారు.శనివారం కావలిపల్లి అంగనవాడి సెంటర్లో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి పై అవగాహన కార్యక్రమం చంద్రశేఖర్ వారి సిబ్బందితో కలిసి నిర్వహించారు. సికిల్ సెల్ అనిమియా ఒక దీర్ఘకాలిక వ్యాధి అని, లక్షణాలను బట్టి సమయానికి వ్యాధి నిర్ధారణ చేసుకొని వైద్య సంరక్షణతో సమస్య లేకుండా రోగి యొక్క జీవన నాణ్యతను ఆందోళన పడకుండా మెరుగు పర్చుకోవచ్చునని,లేనిచో రక్తంలోని హిమోగ్లోబిన్ శరీరంలోని వివిధ భాగాలకు ఆక్సిజన్ తీసుకెళ్లే సామర్థ్యాన్ని తగ్గించిడమేకాకుండా, శరీరములో రక్తకణాల పరిమాణం తగ్గి తీవ్ర రక్తహీనత కు దారితీస్తుందని, అప్పుడురక్తహీనత ,కళ్ళు పసుపు రంగులోకి మారడం, ఒళ్ళు మరియు కీళ్ల నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గర్భధారణ సమయం ఇబ్బందులు ఉంటాయన్నారు.

గంజాయి నుండి యువతను కాపాడతాం

మహిళలకు పూర్తి భద్రత అందిస్తాం : మంత్రి అనిత

విశాలాంధ్ర - రేణిగుంట : రాష్ట్రంలో గంజాయి నుండి యువతను కాపాడతామని, మహిళలకు పూర్తి భద్రత అందిస్తామని రాష్ట్ర హెూమ్ శాఖా మంత్రి వంగల పూడి అనిత తెలిపారు. మంత్రి వంగల పూడి అనిత తిరుమల పర్యటన నిమిత్తం విజయవాడ నుండి ఇండిగో విమానంలో శనివారం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్నారు. అనితకు రేణిగుంట విమానాశ్రయంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అనిత మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి వలన యువత పక్కదోవ పడుతోందని అన్నారు. గంజాయిని కట్టడి చేయడం వలన యువతను కాపాడుకోవచ్చని అన్నారు. మహిళలకు పూర్తి భద్రత అందిస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో అక్రమంగా ప్రభుత్వ భూములలో నిర్మించిన వైసిపి కార్యాలయాలను తొలగిస్తామని అన్నారు. మహిళలే ఎన్డీఏ కూటమికి భారీ సంఖ్యలో ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించారని తెలిపారు. గంజాయి రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రాన్ని తీర్చిదిద్దిన వైసిపి ప్రభుత్వం అని తెలిపారు.

డయేరియా విషయంలో నిర్లక్ష్యం తగదు : కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: డయేరియా విషయంలో నిర్లక్ష్యం తగదని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్ మోహన్ ఆదేశించారు. శని వారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్టాప్ డయేరియా క్యాంపెయిన్2024 కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని సంబంధిత శాఖల అధికారులైన ఆర్ డబ్ల్యూ ఎస్, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, స్త్రీ శిశుసంక్షేమశాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డయేరియా నియంత్రణ వ్యక్తిగత పరిశుభ్రత పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జూలై ఒకటో తేదీ నుంచి ఆగస్టు 31 వరకు రెండు నెలల పాటు ప్రచార కార్యక్రమాలను నిర్వహించా లన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖలు సమన్వ యంతో పని చేయాలన్నారు. మంచినీటి పైపులైన్లు, లీకేజిలు లేకుండా చూడాల న్నారు. విలేజ్ సెక్రటేరియట్, ఎఎన్ఎం, అంగన్వాడీ సిబ్బందితో ఇంటి ంటా ప్రచారంచేయాలన్నారు గ్రామ వార్డు సచివాలయాల సిబ్బందిని,ఎఎన్ఎం అంగన్ వాడీ,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పూర్తి భాగస్వామ్యం తో వ్యక్తిగత పరిశుభ్రతపై ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని పెద్దఎత్తునచేపట్టాలనన్నారు.జూలై 1 నుండి ఆగష్టు 31 వరకూ రెండు నెలల పాటు నిర్వహించే డయేరియా నియంత్రణ ప్రచార కార్యక్రమాన్ని ఐదేళ్ళ లోపు చిన్నారులు ఎవరూ డయేరియాతో చనిపో కూడదనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం ను చేపట్టింద న్నారు. ఈకార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత,చేతులను శుభ్రంగా ఉంచుకోవడం,వ్యర్థాల సక్రమ నిర్వహణ, సురక్షిత తాగునీరు, ఫంక్షనల్ టాయిలెట్సుపై ఇంటింటా ప్రచార కార్యక్రమం చేపట్టి ఓఆర్ఎస్ ప్యాకెట్లు,జింక్ ట్యాబ్లెట్లు పంపిణీకి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.అదే విధంగా రోటావైరస్, మీజిల్స్ ఇంజక్షన్లు వేయడం వంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.హైరిస్క్ ఏరియాల్లో ర్యాపిడ్ యాక్షన్ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సంబంధిత శాఖల భాగస్వామ్యం తోపాటు వివిధ స్వచ్ఛంధ సంస్థలను కూడా ఈప్రచార కార్యక్రమంలో భాగస్వాములను చేయాల్సి ఉంటుందనన్నారు. డయేరియా నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలనన్నారు. ఈ ప్రచార అవగాహన కార్యక్రమం లో భాగంగా జిల్లా స్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఇంటర్ సెక్టోరల్ టాస్కు ఫోర్సు కమిటీని ఏర్పాటు చేసి ఓఆర్ఎస్, జింక్,ఐవి ఫ్లూఇడ్స్ సరిపడిన స్టాకు అందు బాటులో ఉంచాలని, ఈనెల 24 నుండి 30 వ తేదీ లోపు విలేజి,వార్డు సచివాలయాలు,విలేజ్ హెల్త్ క్లినిక్, పి హెచ్సి,యుహెచ్సి , జిల్లా స్థాయి మైక్రో ప్లాన్ రూపొందించుకుని ఏఆర్ఎస్ ,జింక్ కార్నర్, కమ్యునికేషన్ స్ట్రాటజీ మానిటరింగ్ మెకానిజాన్ని రూపొందించుకోవాల్సి ఉంటుం దనన్నారు.అలాగే డయేరియా నియంత్రణపై ఈనెల 24 నుండి 30 వరకు గ్రామ,వార్డు సచివాలయాలు,విలేజ్ హెల్తు క్లినిక్లు,ఎ హెచ్సి,జిల్లా స్థాయిలో అందరు స్టేక్ హెూల్డర్లకు కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ ఇవ్వాలన్నారు.ఆర్ డబ్ల్యుఎస్ వారు గ్రామ, మండల,జిల్లా స్థాయిల్లో వాటర్ క్వాలిటీ పరీక్షల కిట్లు అందుబాటులో వుంచి పెద్దఎత్తున నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలనన్నారు. అన్నిఅం గన్వాడీ కేంద్రాల్లో చిన్నారులందరికీ సురక్షిత,వేడి నీళ్ళు తాగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.అన్ని పాఠశాలలు, హాస్టల్ లు, నీటి ట్యాంకులందు శుభ్రతను పరీక్ష చేసి క్లోరినేషన్ అయిన తర్వాతనే విడుదల చేయాలన్నారు. మండలం నందు డయేరియాపై సెన్సిటైజేషన్ కార్యక్రమం వైద్యాధికారులు మరియు లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో ఈనెల 24న పూర్తి చేసి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. మండల వైద్యాధికారులు వెంటనే ఏఎన్ఎం , ఆశా, అంగన్వాడి కార్యకర్తలకు డయేరియా పై శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని తెలిపారు. శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 5 సంవత్సరాల లోపు పిల్లలను ఇంటింటి సర్వే ఏఎన్ఎం ఆశా మరియు అంగన్వాడీ కార్యకర్త ద్వారా చేసి డయేరియా పై అవగాహన కార్యక్రమం నిర్వహించా లన్నారు. ఎక్కడైనా డయేరియా కేసు వస్తే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు తెలియజేసి మెడికల్ క్యాంపు నిర్వహించాలని, ప్రతి గ్రామంలో డయేరియాపై విపులంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సిహెచ్ఓ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు డయేరియా రాకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత ్తలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. వీటన్నింటినీ జిల్లా అధికా రులు పర్యవేక్షిస్తూ డయేరియా మరణాలు రాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ విజయ్ కుమార్, డి సి హెచ్ ఎస్ డా. రాజశేఖర్, జెడ్పి సిఈఓ గ్లోరియా, డిపిఓ లక్ష్మి, అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ ప్రసాద్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి నాగ శైలజా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు : నగర కమిషనర్

విశాలాంధ్ర -చిత్తూరు : వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చిత్తూరు నగరంలో లోతట్టు ప్రాంతాలు, మేజర్ డ్రైన్లు, కూడళ్ళు, కాలనీల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కమిషనర్ అరుణ నగరపాలక ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ నగరంలోని ప్రధాన కూడళ్ళు, పలమనేరు రోడ్డు, సంజయ్ గాంధీ నగర్, ఇరువారం వంతెన, సాంబయ్య కండిగ, కొండారెడ్డిపల్లి తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం చేస్తున్న మురుగు నీటి కాలువల్లో పూడికతీత పనులను మరింత పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. వర్షపు నీటితో ఎక్కడా ప్రజలు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. కల్వర్టర్లు, కాలనీల్లో, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ చేరకుండా తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశం చేశారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం తీసుకోవాల్సిన చర్యల పైన సూచనలు చేశారు. ప్రధానంగా నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వేయడం, నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం స్ప్రేయింగ్ చేయాలన్నారు. డయేరి యా, మలేరియా కేసులు రాకుండా ముందస్తు చర్యలు పక్కాగా చేయాలన్నారు. ప్రధానంగా ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ వందశాతం జరగాలని, ఎక్కడ చెత్త కుప్పలు పడేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొబ్బరి చిప్పలు పూర్తిస్థాయిలో తొలగించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని ఆరోగ్య అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట ఎంహెచ్వో డా.అనిల్ కుమార్ నాయక్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు కార్యదర్శులు, మేస్త్రీలు ఉన్నారు.

కొత్త ప్రభుత్వానికి శుభాకాంక్షలు...

అంగన్వాడీల సమ్మె కాలంలో

గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరిచి జీతాలు పెంచాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ డిమాండ్

విశాలాంధ్ర -తిరుపతి: అంగన్వాడి జిల్లా సమితి ముఖ్యుల సమావేశం స్థానిక ఎస్టియు కార్యాలయము నందు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు శాంతి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ .ప్రేమ ,ఎ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలుపుతూ గత ప్రభుత్వం ఉన్న సందర్భంలో సందర్భంగా జరిగిన 42 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరిచి జీతాలను వెంటనే పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. కొత్తగా రాష్ట్ర ప్రభుత్వంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి గారికి, చిత్తూరు జిల్లాలో గెలిచిన నూతన శాసనసభ్యులందరికీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ అండ్ అసోసియేషన్ యూనియన్ రాష్ట్ర సమితి తరపున శుభాకాంక్షలు తెలుపుతూ అంగన్వాడి కార్మికుల సమస్యలను పరిశీలించి వారికి న్యాయం చేసి జీతాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాము. గతంలో టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు అంగన్వాడీ సొంత భవనాలు నిర్మాణంలో చేసిన బిల్డింగులు కొన్ని పూర్తి కాలేదు అలాంటి బిల్డింగ్లను పూర్తి చేసి అంగన్వాడీ సెంటర్లకు సొంత భవనాలను నిర్మించి తెలంగాణ ప్రభుత్వం లాగా అంగన్వాడి సెంటర్ లో ఉన్న పిల్లలకు యూనిఫామ్ ఇచ్చి నాణ్యమైన పౌష్టికాహారం అందించి అంగన్వాడీ కార్యకర్తలకు ఆన్లైన్ పని భారం తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ , ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కోదండయ్య అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కే ప్రభావతి జిల్లా నాయకులు సి.శాంతి అరుణ రాధమ్మ రమాదేవి రాధా ఝాన్సీ సుబ్బమ్మ పాల్గొన్న నాయకులు.

ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఒలంపిక్ డే ప్రదర్శన

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ :శనివారం తిరుపతి లో ఒలంపిక్ డే సందర్భంగా తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద నుండి తిరుపతి ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రదర్శన ప్రారంభించారు .తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచి ప్రవీణ్ మరియు డిఎస్డివో సయ్యద్ సాహెబ్ జెండాని ఊపి ప్రదర్శన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా తిరుపతి మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ మరియు డివైఇ ఓ విచ్చేసి జ్యోతిని వెలిగించి ప్రదర్శనగా బాలాజీ కాలనీ మీదుగా టౌన్ క్లబ్ మరియు క్యాంపస్ స్కూల్ మీదుగా తిరిగి స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద ముగిసింది.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలు ఎస్పీ జేఎన్ఎంహెచ్ స్కూల్ మాల వ్యాధి మున్సిపల్ హై స్కూల్ ఎస్ వి హై స్కూల్ పద్మావతి గర్ల్స్ హై స్కూల్ ఎస్ కే ఆర్ ఎస్ హై స్కూల్ కేంబ్రిడ్జ్ హై స్కూల్ జి ఎస్ ఆర్ మ్యాగ్నెట్ హై స్కూల్ ఎస్వీయూ క్యాంపస్ స్కూల్ ఆర్ఎస్ మాట మున్సిపల్ హై స్కూల్ గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎంజీఎం హై స్కూల్ మరియు కార్యక్రమానికి వందలాది మంది క్రీడాకారులు, క్రీడాభిమానులు, క్రీడా సంఘాల నాయకులు, పాల్గొని ప్రదర్శనను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీధర్సి,హెచ్ సాయి కుమార్ డివైఈవో బాలాజీ, ఎంవీఎస్ మణి, శివ ప్రసాద్, ప్రసన్న కుమార్ రెడ్డి , ఏ ఈశ్వర్ ప్రకాష్, పీఏటీలు విజయ కుమారి ,సుధా రాణి,జెన్ స్పోర్ట్స్ కిరణ్,ఎం కుమార్, రెడ్డప్ప,కైలాష్ , శంముగం, రాజనర్సింహ, గజేంద్ర ,మురళి, సురేష్, మాలిని ,హరి ,చక్రవర్తి, హిందూజా శశి ప్రేమ్నాద్ తదితరులు పాల్గొన్నారు.